ప్రజాశక్తి





బుధవారం 7 మే 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

'వెలిగొండ'పై శ్రద్ధ ఏదీ.?

- ఏడాదిగా అరకొర నిధులతో కాలక్షేపం
- రెండో సొరంగంలో నత్తనడకన లైనింగ్ పనులు
- మొదటి సొరంగంలో 2 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా మట్టి..
- నిర్వాసితులకు ప్యాకేజీ నిధులు ఇప్పటికీ ప్రశ్నార్థకం..



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మూడు జిల్లాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు.. 15 లక్షల జనాభాకు తాగునీరు అందించే ఉద్దేశంతో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టుపై పాలకుల దోబూచులాటలే సాగుతున్నాయి. దీన్ని పూర్తి చేసినట్లుగా చూపి గత ప్రభుత్వ హయాంలో అప్పటి సిఎం జగన్ ప్రారంభోత్సవం చేశారు. దీన్ని పూర్తి చేశారా? నీళ్లు వచ్చాయా? అంటూ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం సభలో హేళగా మాట్లాడారు. అయితే వెలిగొండను తామే పూర్తి చేస్తామని ప్రకటించారు. ఏడాదిగా ఏం జరుగుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ ఉన్నట్లు కనిపించడం లేదు. ఎన్నికల ముందు నుంచే పనులు ఆగిపోయాయి. అరకొరగా ఏదో జరుగుతుందనే విషయం చెప్పడానికి కొన్ని చేస్తున్నారు. దీన్ని పూర్తిచేయాలనే లక్ష్యం మాత్రం ఇప్పట్లో కనిపించడం లేదు. ఆశలు కూడా సన్నగిల్లుతున్నాయి. రెండేళ్లలో వెలిగొండను పూర్తి చేసి రైతులకు నీళ్లిస్తామని ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా వీరాంజనేయస్వామి ప్రకటించారు. వీరి ప్రకటనకూ ఏడాది కావస్తోంది. అధికారం వచ్చిన రోజుల్లో విజయోత్సవ సభలోనూ జిల్లా నేతలు ఇదే ప్రధాన ఎజెండాగా ప్రకటించారు. తర్వాత జరిగిన శాసనసభ సమావేశాల్లోనూ, బడ్జెట్ సమావేశంలోనూ వెలిగొండను ప్రస్తావించలేకపోయారు. ఎందుకంటే సిఎం చంద్రబాబు మైండ్‌లో వెలిగొండకు ప్రాధాన్యత అంతగా లేదు. మార్కాపురం పర్యటనలోనూ కనీసం దాని పరిశీలనకు కూడా వెళ్లలేదు. అంటే దానిపై ఉన్న శ్రద్ధ ఏమిటో విదితమవుతోంది. ఇటీవల ▶ 2లో

గ్రానైట్‌కు 'ట్రంప్' దెబ్బ.!

- కుదేలైన పరిశ్రమ
- నెల రోజులుగా ఆగిన గెలాక్సీ గ్రానైట్ ఎగుమతులు
- అల్లాడుతున్న పాలిషింగ్ యూనిట్ల యజమానులు



ఎగుమతికి సిద్ధంగా ఉన్న గ్రానైట్ స్లాబుల కంటైనర్ల షిప్పు

ప్రజాశక్తి-చీమకుర్తి

మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న గెలాక్సీ గ్రానైట్‌పై ట్రంప్ పన్నుల భారం తీవ్ర ప్రభావం చూపుతోంది. గత నెల రోజులుగా గెలాక్సీ గ్రానైట్ స్లాబుల ఎగుమతి పూర్తిగా నిలిచిపోయింది. ఇదే పరిస్థితి మరో రెండు నెలల పాటు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ముడి రాయి దొరకక, ప్రాసెసింగ్ ఛార్జీలు పెరిగిపోయి.. అధికారుల దాడులు ఎక్కువయ్యి.. పాలిసింగ్ యూనిట్ల యజమానులు అల్లాడుతున్నారు. గెలాక్సీ గ్రానైట్ స్లాబులు ఎగుమతులలో 95 శాతం వియత్నాం, ఈజిప్ట్ దేశాలకు ఎగుమతి అవుతుంది. అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ వచ్చాక ఆయా దేశాలపై పన్నులు ఇబ్బడిముబ్బడిగా పెంచిన విషయం తెలిసిందే. వియత్నాం తాను దిగుమతి చేసుకున్న గెలాక్సీ స్లాబులను అమెరికా దేశానికి తిరిగి ఎగుమతి చేస్తుంది. అమెరికా వియత్నం ఎగుమతులపై 47 శాతం పన్నులను విధించింది. దీంతో వియత్నాం తాను దిగుమతి చేసుకుంటున్న గెలాక్సీ గ్రానైట్ బయ్యర్ల చెల్లింపులు ఆపింది. బయ్యర్లు పాలిషింగ్ యూనిట్ల యజమానులకు చెల్లింపులు కష్ట సాధ్యంగా మారింది. అదేవిధంగా ఈజిప్టు దేశం కూడా తాను దిగుమతి చేసుకుంటున్న గెలాక్సీ గ్రానైట్ రేట్లను మరీ తగ్గించి అడుగుతుంది. మన చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ స్లాబులు వియత్నాంకు నెలకు 300 కంట్రైనర్లు, ఈజిప్టుకు నెలకు దాదాపు 150 కంట్రైనర్లు ఎగుమతి అవుతుంటాయి. ఒక్కో కంట్రైనర్‌కు 6 వేల డాలర్లు వంతున ప్రభుత్వానికి విదేశీ మార్గద్రవ్యం లభిస్తుంది. 450 కంట్రైనర్లకు నెలకు దాదాపు రూ.20 కోట్ల విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది. అయితే గత నెల రోజులుగా చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ఎగుమతులు నిలిచిపోవడంతో ప్రభుత్వానికి రూ.20 కోట్ల విదేశీ మారకద్రవ్యం నష్టపోయింది. దీనికి తోడు ఇజ్రాయిల్ గాజా యుద్ధం వల్ల నౌకలు ఎర్ర సముద్రం దాటి చుట్టూ తిరిగిపోవడం వల్ల షిప్ ఛార్జీలు కూడా పెరిగి ఉన్నాయి. అంతేగాక ఈజిప్టు గత ఏడాదిగా చీమకుర్తి నుంచి ముడి గ్రానైట్‌ని దిగుమతి చేసుకొని ప్రాసెసింగ్ నిర్వహించి ఇతర దేశాలకు అమ్ముతుంది. దీనివల్ల కూడా ఈజిప్టుకు గెలాక్సీ స్లాబులు ఎగుమతులు తగ్గుముఖం పట్టాయి.

బయ్యర్లు, యజమానుల పరిస్థితి అగమ్యగోచరం

ఒక వైపు పాలిషింగ్ స్లాబ్‌ల ఎగుమతులు మందగించడంతో బయ్యర్ల పరిస్థితి ▶ 2లో

నల్లబర్లీ పొగాకు రైతులు

అఘాయిత్యాలకు పాల్పడొద్దు..

- ప్రభుత్వం అండగా ఉంటుంది..
- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్
- గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యమవుతాయని రైతుల ఆవేదన



రాజశేఖర్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి, ఢిల్లీ రావు, పొగాకును పరిశీలిస్తున్న ఏలూరి

ప్రజాశక్తి-పర్చూరు

నల్లబర్లీ పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, పొగాకు రైతులెవ్వరూ ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ చెప్పారు. ప్రైవేటు కంపెనీలతో మాట్లాడి పొగాకును కొనిపిస్తామని, ఒకవేళ వాళ్లు ముందుకు రాకపోతే మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుండి పొగాకును కొనుగోలు చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంగళవారం నాడు ▶ 2లో

వీరన్నపాలెంలో పొగాకు కౌలు రైతు ఆత్మహత్య



సాంబశివరావు(ఫైల్)

పర్చూరు మండలంలోని వీరన్నపాలెంలో వైట్ బర్లీ పొగాకు కౌలు రైతు ఉప్పుటూరి సాంబశివరావు(42) ఇంట్లో ఉరేసుకొని మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. సాంబశివరావు ఐదు ఎకరాల్లో పొగాకు పంటను సాగు చేశాడు. దానికి కావాల్సిన పెట్టుబడి మొత్తాన్ని అప్పు తెచ్చుకున్నాడు. పొగాకు పంట చేతికొచ్చాక ఎవరూ కొనలేదు. మొత్తం రూ.10 లక్షలకు పైనే అప్పు ఉంది. ప్రస్తుతం పొగాకుకి గిట్టుబాటు ధర లేకపోవడం, దీనికి తోడు అతని అనారోగ్యం కూడా కొంత క్షీణించడంతో ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి భార్య యశోద, ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మంగళవారం పొగాకు పండించిన రైతులతో మాట్లాడేందుకు ఉప్పుటూరు గ్రామానికి వస్తున్న తరుణంలో రైతు ఆత్మహత్య చర్చనీయాంశంగా మారింది.

పొదిలి, కురిచేడులో

స్వల్పంగా భూప్రకంపనలు

- ఐదు సెకన్ల పాటు కంపించిన భూమి
- భయంతో ఇళ్లలో నుండి బయటకి పరుగులు తీసిన ప్రజలు..

ప్రజాశక్తి-పొదిలి

జిల్లాలోని పొదిలి, కురిచేడు ప్రాంతాల్లో మంగళవారం ఉదయం స్వల్పంగా భూమి కంపించింది. పొదిలిలో ఉదయం 9.45 – 9.50 నిమిషాల మధ్యకాలంలో భూమి స్వల్పంగా కంపించింది. సుమారు ఐదు సెకన్ల పాటు పెద్దశబ్దంతో ప్రకంపన రావడంతో ప్రజలు ఇళ్ల నుంచి ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. ఇటీవల కాలంలో పొదిలిలో ఇప్పటి వరకు మూడు సార్లు భూమి కంపించినట్లు స్థానిక ఆర్ఎంపీ వైద్యులు సయ్యద్ ఇమాంసా తెలిపారు. మంగళవారం నాటి హఠాత్పరిణామంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని పొదిలి ప్రాంత ప్రజలు ఒకింత ఆందోళన చెందుతున్నారు. మొత్తంగా చీమకుర్తి గ్రానైట్ క్వారీలు సమీపంలో ఉండటంతో భవిష్యత్తులో ఎప్పుడైనా భూకంపం వచ్చే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు.

– కురిచేడు మండలంలోని బోధనంపాడు, కురిచేడు పంచాయతీలోని కాటంవారిపల్లె గ్రామాల్లో మంగళవారం ఉదయం 9.50 గంటల సమయంలో భూమి రెండు సెకన్ల పాటు కంపించింది. దీంతో ఈ రెండు గ్రామాల ప్రజలు కొంతసేపు ఏమైందో అర్థం కాక భయాందోళనకు గురయ్యారు.



మాట్లాడుతున్న మంత్రి స్వామి

నీటి సమస్య లేకుండా చర్యలు

గ్రానైట్‌కు 'ట్రంప్' దెబ్బ.!

(మొదటిపేజీ తరువాయి)

అగమ్య గోచరంగా తయారైంది. వియత్నాం మరియు ఈజిప్ట్ దేశాలకు మెటీరియల్ సప్లై చేస్తున్న బయ్యర్లకు గడ్డు పరిస్థితి ఏర్పడింది. ఆయా దేశాలు పన్నులు పెరగడంతో రేట్లు తగ్గించి మెటీరియల్ అడుగుతున్నారు. ఇప్పటివరకు అండర్ సైజ్ మెటీరియల్ రూ.75, రూ.65 ఉండేది. దానిని ఇప్పుడు రూ.71, రూ.61లకు బయ్యర్లు అడుగుతున్నారు. అది కూడా మెటీరియల్ ఎగుమతి అయ్యాక 20 రోజుల తర్వాత పేమెంట్ అంటున్నారు. రేట్లు తగ్గించి యజమానుల నుంచి మెటీరియల్ కొనుగోలు చేయడానికి బయ్యర్లు వెనకడుగు వేస్తున్నారు. పేమెంటు విషయం కూడా తేలేకపోవటంతో మార్కింగ్ చేయడం దాదాపు ఆగిపోయింది.

ప్రతి పాలిసింగ్ యూనిట్లలో ఐదు, ఆరులోడ్ల మెటీరియల్ నిల్వలు పేరుకుపోతున్నాయి. ట్రంపు పన్నుల విధింపు అమలులో కొన్ని రోజులు వెసులుబాటు కల్పించడంతో బయ్యర్లు మళ్లీ మార్కెట్ పుంజుకుంటుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. మరోవైపు పాలిసింగ్ యూనిట్ల యజమానులు యూనిట్లలో నిల్వలు పేరుకుపోవడం, ఖర్చులు పెరిగిపోవడం, ఈఎంఐలు కట్టాల్సి రావటం, కరెంట్ బిల్లులు కట్టాల్సి ఉండటం.. ఇలాంటి సమస్యలతో సతమతమవుతూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మరోవైపు స్లాబు రేటు పెంచడం, టన్నేజీ సిస్టం అమలు చేయాలని చూడటం లాంటి సమస్యలతో సతమతమవుతున్న యజమానులను ఆదుకోవాలని యజమానులు కోరుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రానైట్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని ఆకాంక్షిస్తున్నారు.

అఘాయిత్యాలకు పాల్పడొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

పర్చూరు మండలం, ఉప్పుటూరు గ్రామాన్ని సందర్శిం చారు. పొగాకు రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. రాజశేఖర్ మాట్లాడుతూ రైతుల బాధలను సిఎంకు వివరిస్తామని చెప్పారు. రెండు రోజుల్లో పొగాకు కంపెనీలతో తిరిగి భేటీ అవుతామని చెప్పారు. పొగాకు కొనుగోలుకు ఒప్పిస్తానని చెప్పారు.

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ పొగాకు రైతులకు సమస్య తీవ్రంగా ఉందని, కలిసికట్టుగా ఉంటే ఏ సమస్య అయినా సాధించడం వీలు కలుగుతుందని చెప్పారు. కంపెనీలు చెప్పే దానికి రాజీపడి పొగాకును నష్టానికి అమ్ముకోవద్దని హితవు పలికారు. పొగాకు రైతులు బాగుంటే కంపెనీలు బాగుంటాయని, ఆ విధంగా కంపెనీ ప్రతినిధులు కూడా ఆలోచించాలని చెప్పారు. పొగాకు కంపెనీలు రైతులకు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని కోరారు. కంపెనీలు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. రైతులు కొంచెం ఓపిక పట్టాలని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. ఈ ప్రాంతంలో ఎంత సాగు చేశారు, ఇప్పటివరకు రైతులు ఎంతవరకు అమ్ముకున్నారు.. ఎంత రేటు పడింది, ఎంత రేటు వస్తే గిట్టుబాటు అవుతుంది.. తదితర వివరాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రైతులు మాట్లాడుతూ అడుగాకులు క్వింటా రూ.మూడు వేల నుంచి 2,500 వరకు అమ్ముకున్నామని చెప్పారు. ఎక్కువ శాతం రైతుల వద్ద టాప్ ఆకు ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. గత సంవత్సరం పొగాకు కంపెనీలు క్వింటా రూ.16 నుండి 18 వేల వరకు కొన్నారని ఈ సంవత్సరం టాపాకు రూ.6 వేలకు మించకుండా ఉందని చెప్పారు. పొగాకు కొనుగోలుకు కంపెనీలు ముందుకు రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగితే ఆటోమేటిగ్గా పొగాకు కంపెనీలు కూడా మంచి ధర కల్పిస్తాయని సూచనలు చేశారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలకు కల్పించి కొనుగోలు చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యమవుతాయని రైతులు ఈ సందర్భంగా తెలియజేశారు. ముందుగా పొగాకు పంటను అధికారులు పరిశీలించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, జేడీ రామకృష్ణ, ఆర్డీవో గ్లోరియా పాల్గొన్నారు.

బాలబాలికలకు నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని శాఖా గ్రంథాలయం వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం గ్రంథపాలకురాలు కటికల ఝాన్సీ ఆధ్వర్యంలో ఉత్సాహంగా కొనసాగుతోంది. మంగళవారం చిన్నారుల నైపుణ్యాలను పెంపొందించేందుకు అనేక రకాల సృజనాత్మక కార్యకలాపాలు నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా పిల్లలలో అభిరుచి పెంచేలా బెలూన్ ఆటలు, కథలు చదవడం, వార్తలు రాయడం, బొమ్మలు వేయడం వంటి వినోదభరితమైన మరియు అభ్యాసకోణంలో సమతుల్యమైన అంశాలను ప్రవేశపెట్టారు. మౌలిక గణిత సూత్రాలను పిల్లలకు అర్థమయ్యేలా పాఠాల రూపంలో అందించి, వారి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు ఝాన్సీ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు ఫోన్, టీవీల్లో ఎక్కువగా గడిపే పరిస్థితుల్లో ఉండగా, ఇలాంటి శిక్షణల ద్వారా వారి బుద్ధిని చురుకుగా ఉంచేందుకు, కొత్త విషయాలు నేర్చుకునే వాతావరణాన్ని కల్పించడమే ఈ శిబిరం లక్ష్యం అని వివరించారు. ఈ శిక్షణ శిబిరంలో మొత్తం 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



బాలబాలికలకు నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

విద్యార్థులకు కోలాటంపై శిక్షణ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని శాఖా గ్రంథాలయంలో ఉచిత వేసవి శిక్షణలో భాగంగా మంగళవారం డ్యాన్స్ ప్రోగ్రాం, కోలాటం, పుస్తక సమీక్షలపై శిక్షణ ఇచ్చారు. గ్రంథపాలకుడు డి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ ఎల్ శివ మంజుల దేవి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు రజక ఉద్యోగుల సమావేశం

ప్రజాశక్తి-మార్కాపురం

రజక ఉద్యోగుల సమావేశం మార్కాపురంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో బుధవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని రజక సంఘాల సమాఖ్య మాజీ డైరెక్టర్ కనిగిరి బాలవెంకటరమణ మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర వాషర్‌మెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, డైరెక్టర్ గుర్రపుసాల రామకృష్ణ, మెడికల్ కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీతలతో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి ఇన్‌చార్జి పివి కృష్ణారావు పాల్గొంటారని వివరించారు. ఈ సమావేశంలో పట్టణంలోని రజక ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

గ్రంథాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కే ఆదిలక్ష్మి మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో విద్యార్థులకు జరుగుతున్న వేసవి శిక్షణా తరగతులను ఆమె పరిశీలించారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు విద్యాభివృద్ధిపై జిల్లా కార్యదర్శి ఆదిలక్ష్మి పలు సూచనలు ఇచ్చారు. ఈ శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థులు మరింత అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. వేసవి ఎండల్లో విద్యార్థులు బయట తిరగవద్దని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులకు సంబంధించి మంచి పుస్తకాలను అందుబాటులో ఉంచాలని గ్రంథపాలకులు కే సత్యనారాయణను ఆదేశించారు. గ్రంథాలయానికి సంబంధించి రికార్డులను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు కే సత్యనారాయణ,



విద్యార్థులతో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణ

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుంచి 24 వరకు ఒంగోలులో జరగనున్నాయి. ఈ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ యర్రగొండపాలెం మండల మహాసభ నిర్వహించారు. ఈ సభకు సీపీఐ మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఇండియా పాకిస్తాన్‌కు మరో రెండు రోజులలో యుద్ధం ప్రారంభమవుతుంది. ఈ యుద్ధంలో ఎవరు మరణిస్తారో తెలియదు. దేశానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు. భారతదేశానికి పాకిస్తాన్‌కు యుద్ధం జరిగితే పాకిస్తాన్ మరో వంద సంవత్సరాల అభివృద్ధి వెనక్కి వెళ్తుందని ఉన్నారు. సామాన్య ప్రజానీకానికి ఏ మాత్రం అవసరం లేని రాజధాని పేరుతో మొత్తం రాష్ట్రాన్ని మరొకసారి అప్పులు ఊబిలోకి చంద్రబాబు తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు డి శ్రీనివాస్, టీసిహెచ్ చెన్నయ్య, జి గురునాథం, కేవీ కృష్ణగౌడ్, మన్నే సాంబశివరావు, బాణాల రామయ్య, గుంటూరు శ్రీను, వై వెంకట శివయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, కే గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

'వెలిగొండ'పై శ్రద్ధ ఏదీ.?

(మొదటిపేజీ తరువాయి)

దానికి రూ.106 కోట్లు కేటాయిస్తూ మంత్రివర్గంలో తీర్మానం చేశారు. తీగలేరు కాలువ, హెడ్ రెగ్యులేటర్ పనుల కోసం ఈ నిధులను కేటాయించారు. ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.9700 కోట్లుగా అంచనా వేశారు. ఇప్పటివరకూ రూ.6,062 కోట్లు ఖర్చు చేశారు. ఇంకా మూడు వేల కోట్లకు పైగానే నిధుల అవసరం ఉంది. వీటిని ఎప్పుడు కేటాయిస్తారన్నదే ప్రశ్న. ఏడాదిలో దీన్ని పూర్తి చేయాలనే ప్రకటన తప్ప కార్యాచరణ ఏమీ కనిపించడం లేదు. ప్రస్తుతం అమరావతి తప్ప మరొకటి ఎజెండాగా కనిపించడం లేదు. ప్రాజెక్టులో ప్రస్తుతం రెండో సొరంగం లైనింగ్ పనులు సాగుతున్నాయి. ఇవి కూడా నత్తనడకన జరుగుతున్నాయి. వేగంగా లేవు. నిధుల్లేకనే ఈ సమస్యగా భావిస్తున్నారు. కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు కూడా ఉన్నాయి. ఇక మొదటి సొరంగంలోనూ అర కిలోమీటరు వరకూ లైనింగ్ పనులను పెండింగ్‌లో పెట్టారు. అంతేకాకుండా రెండో సొరంగాన్ని తవ్వినప్పుడు వచ్చిన మట్టిరాళ్లను మొదటి సొరంగంలో పోశారు. ఇది రెండు లక్షల క్యూబిక్ మీటర్లకు పైగానే ఉన్నట్లు అంచనా. దీన్ని ఇంకా తొలగించలేదు. బయటకు తేవడానికి కనీసం మూడు నెలలు పడుతుందని సమాచారం. ఇక నిర్వాసితులను పూర్తిగా వదిలేశారు. గత ప్రభుత్వం నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం కూడా పెండింగ్‌లోనే పెట్టింది. నిర్వాసితులకు రూ.889 కోట్లు నిధులు అవసరమని కలెక్టర్ అన్సారియా ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో సిఎం చంద్రబాబుకు నివేదించారు. నిధులు రాలేదు. నిర్వాసితులు ముంపు గ్రామాల్లోనే ఉండిపోయారు. మరో వైపు నిర్వాసితుల కోసం ఏర్పాటు చేసిన కాలనీల్లోనూ పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు కాలేదు. గ్రామాలు వదిలి బయటకు రావాలంటే కనీసం ప్యాకేజీలు ఇచ్చినా చాలంటున్నారు. అందుకు గతంలోనూ, ఇప్పుడూ నిధుల కేటాయింపులో నిర్లక్ష్యమే ప్రధాన కారణం. వెలిగొండ కోసం అక్కడ రైతులు ఆందోళన చెందుతున్నారు. నిర్వాసితులూ ప్యాకేజీల కోసం ఎదురుచూస్తున్నారు. చివరి దశకు చేరినా దీనిపై పాలకులు మాత్రం దీన్ని పూర్తి చేసేందుకు శ్రద్ధ చూపడం లేదు. పరిస్థితి చూస్తుంటే వచ్చే ఎన్నికల దాకా ఇలాగే సాగేలా కనిపిస్తోంది.

డొక్కా సీతమ్మ చలివేంద్రం ప్రారంభం

ప్రారంభించిన జనసేన నాయకుడు పాకనాటి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని బస్టాండ్ ఆవరణలో జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ చలివేంద్రాన్ని మంగళవారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పాకనాటి గౌతంరాజు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల దాహార్తిని దృష్టిలో ఉంచుకొని మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చలివేంద్రంలోనే ఒక ట్యాంకును ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజూ ఆ ట్యాంకుకు మినరల్ వాటర్‌తో నింపి ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మల్లి, పెద్ద పండు, చిన్న పండు, సురేష్, రాహుల్, గిరి, శ్రీను, ఫణింద్రతో పాటు ఐదు మండలాల జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
బుధవారం 7 మే 2025



విచారణ చేస్తున్న డిఎల్‌పిఓ పద్మావతి

కార్యదర్శి బెనహర్‌పై విచారణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని మట్టిగుంట కార్యదర్శి బెనహర్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ పూర్తయింది. ఉప్పుగుండూరులో ఇన్‌చార్జి కార్యదర్శిగా, మట్టిగుంట, ఈదుమూడి, ఒమ్మెవరం తదితర గ్రామాల్లో కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ఇంటి పన్నులు వసూలు చేసి ట్రెజరీకి జమచేయకుండా అవినీతికి పాల్పడినట్లు ఉప్పుగుండూరు 14వ వార్డు మెంబరు కనగాల శ్రీనివాసరావు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డిఎల్‌పిఓ పద్మావతి నాగులుప్పలపాడు పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. రికార్డుల పరిశీలించారు. వసూలు చేసిన ఇంటిపన్నులకు సంబంధించిన మొత్తం నగదు ట్రెజరీకి జమ చేసినట్లు పూర్తి ఆధారాలు ఉండటంతో ఎటువంటి అవినీతి జరగలేదని డిఎల్‌పిఓ తేల్చారు. దీంతో పాటు విచారణకు హజరైన ఉప్పుగుండూరు, ఈదుమూడి ప్రస్తుత పంచాయతీ కార్యదర్శులు కిరణ్ కుమార్, రంగారెడ్డిలు ఎటువంటి తప్పిదాలు జరగలేదని లిఖిత పూర్వకంగా తెలిపారు. కాగా ఆరోపణలు ఎదుర్కొన్న మట్టిగుంట కార్యదర్శి బెనహర్ మాట్లాడుతూ గతంలో కొందరు నాపై కక్ష సాధించేందుకు వేదింపులకు గురిచేసే విధంగా చర్యలకు పూనుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఈదుముడిలో పిడుగుపాటుకు మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం రూ.4 లక్షలు మంజూరు చేసింది. ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మంగళవారం బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ లక్ష్మి ప్రసన్న, తహాశీల్దార్ ప్రవీణ్ కుమార్, టిడిపి మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి కాకర్ల లక్ష్మి వరప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుర్రా వీరాంజనేయులు, పార్లమెంట్ ఎస్‌సి సెల్ సెక్రటరీ రంపతోటి అంకారావు, కొండ్రగుంట రంగారావు, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు తెలగతోటి జాన్సన్ నాగేశ్వరావు, ఆళ్ల ప్రేమ్ చంద్ పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-కంభం రూరల్

మండలంలోని జంగంగుంట గ్రామంలో ఓ వ్యక్తి నుంచి అక్రమంగా నిల్వ ఉంచిన 18 బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ బి నరసింహారావు మంగళవారం తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి బుధవారం కోర్టులో హాజరు పరుచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రకృతి విపత్తులపై అవగాహన

ప్రజాశక్తి-తాళ్లూరు

భిన్న వాతావరణ పరిస్థితులు, అకాల వర్షాలు, పెనుగాలులు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడేటటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి బి.ప్రసాదరావు అన్నారు. మండలంలోని సోమవరపాడు గ్రామంలో క్షేత్ర పర్యటనలో భాగంగా రైతులకు, మహిళా రైతులకు జాయింట్ కలెక్టర్, వ్యవసాయశాఖ డిఎఓ ఆదేశాల మేరకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. పిడుగుపాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయకూడని పనుల గురించి వివరించారు.

పెద్దపులి దాడిలో గేదె మృతి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్



పులి పాదముద్ర



మృతి చెందిన గేదెను పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు

మండల పరిధిలోని గొట్టిపడియ గ్రామ శివార్లలోని మేళ్లచెరువు వద్ద మంగళవారం ఉదయం పెద్ద పులి దాడిలో గేదె మృతి చెందింది. అందిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తంగిరాల వెంకటేశ్వర్‌రెడ్డికి చెందిన మూడు గేదెలు మేత కోసం గ్రామ సమీపంలోని పొలాలకు వెళ్లాయి. ఈ క్రమంలో అప్పటికే అటువైపు సంచరిస్తున్న పెద్దపులి ఒక్కసారిగా గేదెలపై దాడికి దిగింది. రెండు గేదెలు తప్పించుకొని వెళ్లిపోగా ఒక గేదెను వెంటాడి చంపింది. ఈ ఘటన గురించి గ్రామంలో తెలియడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. అసలే తమ గ్రామం మారుమూల అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉందని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ గొట్టిపడియ గ్రామస్తులు కాలం వెళ్లదీస్తున్నారు. ఘటన గురించి సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పులి దాడి చేసినట్లు నిర్ధారించి పెద్దపులి పాదాల ముద్రలను సేకరించారు. మరొక ఘటన జరగకముందే అటవీశాఖ అధికారులు, పోలీసులు స్పందించి పెద్దపులిని పట్టుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. పెద్ద పులి దాడిలో మృతి చెందిన గేదె విలువ దాదాపు 80 వేల రూపాయలు ఉంటుందని దాని యజమాని వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

పొగాకు చెక్కులు దహనం చేసి నిరసన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు



పొగాకు చెక్కులు దహనం చేసిన రైతులు

నల్లబర్లీ పొగాకు సాగు చేసిన రైతులు రోడ్డుపై చెక్కులను దహనం చేసి నిరసన తెలిపారు. మండలంలోని కండ్లగుంట పొగాకు రైతులు మంగళవారం నాగులుప్పలపాడులోని ఇంకొల్లు రోడ్డువద్ద పొగాకు చెక్కులను దహనం చేశారు. ఈ సందర్భంగా పొగాకు రైతులు మాట్లాడుతూ ప్రయివేట్ కంపెనీలు నల్లబర్లీ పొగాకు సాగు చేయించి తీరా పంట మొత్తం చేతికి వచ్చిన తరువాత మోసం చేశాయన్నారు. పలుమార్లు రైతుసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టగా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినా నేటికీ కొనుగోలు ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను నిల్వ చేసేందుకు వసతులు లేక ఆందోళనకు దిగినట్లు తెలిపారు. పాలపర్తి సతీష్ 12 ఎకరాలు కౌలు తీసుకొని ఏకరానికి 1.50 లక్షలు పెట్టుబడి పెట్టి సాగుచేసినట్లు తెలిపారు. కూలీలకు డబ్బులు ఇవ్వలేని స్థితిలో దహనం చేశామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కంపెనీల చేత నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయించి ఆదుకోవాలని కోరారు.

కుట్టు మిషన్ స్కీంలో భారీ అవినీతి

వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు

ప్రజాశక్తి-కొండపి



ఏవో రామకృష్ణకు వినతిపత్రం ఇస్తున్న వైసీపీ నాయకులు

కూటమి ప్రభుత్వంలో బీసీ మహిళలకు కుట్టు మిషన్ల స్కీమ్‌లో కోట్లలో స్కాం జరుగుతోందని వైసీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు ఆరోపించారు. మంగళవారం కొండపిలోని స్థానిక బీసీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, ఈ స్కీములో జరుగుతున్న అవకతవకలపై ఎంపీడీవో కార్యాలయం ఏవో రామకృష్ణకు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వీర వసంతరావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిలోని కీలక నేతలు అధికారులతో కలిసి అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ట్రైనింగ్‌లో భాగంగా ఒక్కొక్కరికి రూ.23 వేలు కేటాయించడం జరిగిందని, కానీ రూ.4,300 విలువ చేసే నాశిరకమైన కుట్టుమిషన్లు, శిక్షణకు అయ్యే ఖర్చు రూ.3 వేలు మాత్రమే అవుట్ సోర్సింగ్ సిబ్బందికి కాంట్రాక్టర్ చెల్లిస్తున్నారన్నారు. శిక్షణలో ఉదయం నాలుగు గంటలు సాయంత్రం నాలుగు గంటల కేటాయించాలని అలా కాకుండా మొక్కుబడి కార్యక్రమంగా జరుగుతుందని విమర్శించారు. అనంతరం టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి వారిని అడిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బచ్చల కోటేశ్వరరావు, పుట్టా వెంకట్రావు, తన్నీరు వీరనారాయణ, యనమల మాధవి, షేక్ వన్నూరు, ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, రావూరి ప్రభావతి, పర్చూరు సుబ్బయ్య, సుబ్బు, మిట్ట సాంబశివరావు, రామయ్య, నజీర్, కోడిపిల్ల ప్రసాద్, బాలిశెట్టి కొర్నేలు రావులపల్లి శివకృష్ణ, బాబు రాజా బాబు, పారెళ్ల అజయ్, పారెళ్ళ అరుణ్, మురగళ్ళ శేషు, బాలిశెట్టి యాకోబు, పొదిలి నరసింహ, దేవదాస్, యామవరపు బ్రహ్మయ్య, గోనుగుంట వీరాంజనేయ శర్మ, చిరంజీవి పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-దర్శి

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం కురిచేడు రోడ్డులోని తిరుపతిరెడ్డి షాపు వద్ద రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆరుగురు వికలాంగులకు వీల్‌చైర్లు, ఇద్దరికి కుట్టు మిషన్లు అందజేసినట్లు రోటరీ క్లబ్ నాయకుడు స్థానిక తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారు పేదలకు రూ.60 వేల విలువైన కుట్టు మిషన్లు, వీల్ చైర్లు ఇవ్వడం పట్ల అభినందించారు. సిఐ వై.రామారావు చేతుల మీదుగా కుట్టుమిషన్లు, వీల్ చైర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.కోటేశ్వరరావు, అమ్మవరపు నారాయణరెడ్డి, సభ్యులు పేరెడ్డి సోము, దుర్గారెడ్డి, మారం శివకోటిరెడ్డి, మాస్టర్ శ్రీనివాసులు, మారం సత్యనారాయణరెడ్డి, ఏరువ లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వీల్‌చైర్లు అందజేసిన రోటరీ క్లబ్ సభ్యులు

నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఒంగోలు ఎన్‌ఫోర్సుమెంట్ విభాగం ఆధ్వర్యంలో మార్కాపురం సర్కిల్ పరిధిలోని సిబ్బందితో కలిసి మండలంలోని వై చెర్లోపల్లి గ్రామంలో మంగళవారం దాడులు నిర్వహించినట్లు మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ ఎం వెంకటరెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని దాసరి రామయ్య అనే వ్యక్తిని అరెస్టు చేస్తున్నట్లు చెప్పారు. ఇదే కేసులో మెగావత్ చందు నాయక్‌ను నిందితుడిగా చేర్చినట్లు చెప్పారు. ఈ కేసులో నిందితులకు బెల్లం విక్రయించిన వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు.



ఉద్రిక్తతను సద్దుమణిచిన పోలీసులు

విగ్రహం తొలగింపులో వివాదం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని నేతివారిపాలెంలో మహాత్మా గాంధీ విగ్రహం తొలగింపు వివాదానికి దారి తీసింది. గాంధీ విగ్రహం శిథిలమైపోతుందని, ఎండలో ఉందని గమనించిన ఒక వర్గం వారు వెంటనే నూతన విగ్రహాన్ని కొంత దూరంలో ఉన్న చెట్టుక్రింద రేకులు ఉన్న ప్రదేశంలో శనివారం ఏర్పాటు చేశారు. పాత విగ్రహం ఉన్న స్థానంలోని నూతన విగ్రహాన్ని స్థాపించాలని లేదా పాత విగ్రహానికి ఇటీవలనే మరమ్మత్తులు చేయించి రంగులు వేశామని దానినే కొనసాగించాలని మరో వర్గం వారు డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి 11:30 గంటల సమయంలో జెసిబి సహాయంతో పాత విగ్రహాన్ని తొలగించడానికి ప్రయత్నిస్తున్న సమయంలో మరొక వర్గం వారు వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న కొండపి పోలీసులు ఎస్సై ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చారు. తొలగించిన పాత విగ్రహం స్థానంలో టిడిపికి చెందిన నాయకుల విగ్రహాలు పెడతారంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-మద్దిపాడు

మండలంలో విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. రాచవారిపాలెం, కీర్తిపాడు, గుండ్లపల్లి, దొడ్డవరం, ఘడియాపూడి, మల్లవరం, కొలచనకోట గ్రామాల్లో 2018 సంవత్సరంలో రైతు సేవా కేంద్రాల ద్వారా కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ పథకంలో రైతు గ్రూపులకు యంత్ర పరికరాలు, సబ్సిడీపై ట్రాక్టర్లు ఇచ్చారు. సదరు పరికరాల తనిఖీ నిమిత్తం బ్యాంకు లోన్‌కు సంబంధించిన వివరాలను విజిలెన్స్ ఏవో ప్రసాదు తనిఖీలు చేపట్టారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి కె.రమేష్ బాబు, విజిలెన్స్ కానిస్టేబుల్ చెన్నకృష్ణ, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.



టోపీలు, కూలింగ్ గ్లాసెస్ అందజేసిన డీఎస్పీ

టోపీలు, కూలింగ్ గ్లాసులు అందజేత

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఎండ నుంచి రక్షించుకోడానికి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐ ఖాజావళి, ఎస్.ఐ శ్రీరామ్ సహకారంతో వైట్ హ్యాట్ మరియు కూలింగ్ గ్లాస్‌లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చక్కగా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. ట్రాఫిక్ నిర్వహణ చేస్తు ప్రజల మన్ననలు పొందాలని డిఎస్పీ వారికి సూచించారు.


సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి- భట్టిప్రోలు

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతులమీదుగా మంగళవారం అందజేశారు. పెదపులివర్రు గ్రామానికి చెందిన కందుల అర్జునమ్మకు రూ.41886, ఓలేరు గ్రామానికి చెందిన ముమ్మలనేని మల్లికార్జునరావు కు రూ.40,095, రాచూరు గ్రామానికి చెందిన చిలకా సామ్రాజ్యం కు రూ.37,878, భట్టిప్రోలు గ్రామానికి చెందిన అడిగోపుల విజయ మారుతి మణికి రూ.25,000, ఐలవరం గ్రామానికి చెందిన జొన్నాదుల హేమంతకు రూ. .20,000 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

పొగాకు రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-పర్చూరు

పొగాకు కొనుగోలు ప్రారంభించి, రైతులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలోని ఉప్పుటూరు గ్రామంలో రైతులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం ధరకు తగ్గకుండా క్వింటాకు రూ.15, 000 ఇవ్వాలని కోరారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన పొగాకు బేళ్లను నాణ్యత లేదనే వంకతో తిప్పి పంపరాదని కోరారు. టుబాకో బోర్డు పరిధిలో బర్లీ పొగాకును చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం అధ్యక్షుడు ఎం.హరిబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్. గంగయ్య , పి.కొండయ్య ,ఎం. డేవిడ్ పాల్గొన్నారు.


వేసవి శిక్షణా తరగతులకు హాజరైన విద్యార్థులు

గ్రంథాలయంలో పుస్తక పఠనం

ప్రజాశక్తి- చీరాల

గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులు విద్యార్థుల మేధస్సుకు అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని గ్రంథపాలకురాలు డి. ధనమ్మ తెలిపారు. చీరాల శాఖాగ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా చిన్నారుల చేత పుస్తక పఠనం చేయించారు. అందులో భాగంగా విద్యార్థుల చేత నీతి కథలు,జాతీయ నాయకుల జీవిత చరిత్రలను చదివించారు. అనంతరం ఎస్‌కె. కమల్ బాబు స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఎస్‌కె. మునీర్ ఖాన్ విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.

20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

సమ్మె నోటీసులు అందజేసిన ఆశా వర్కర్లు

ప్రజాశక్తి- చీరాల

ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ మార్పు చేయాలని, ఈనెల 20న నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ ఈపురుపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దేవికి ఆశావర్కర్లు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒప్పంద జీవోలు విడుదల చేయాలన్నారు. నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలన్నారు. లేబర్కోడ్స్ రద్దు చేయాలన్నారు. చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్స్ సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 20న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్స్ అందరూ పాల్గొనాలని కోరారు. కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు.విధినిర్వహణలో ప్రమాదవశాత్తు మరియు అనారోగ్యంతో ఆశావర్కర్లు అర్ధాంతరంగా చనిపోతున్నారు. ప్రభుత్వం ఆశావర్కర్స్ గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఏజెన్సీలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశా వర్కర్లుగా మార్పు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరమ్మ, ఝాన్సీలక్ష్మి, ధనలక్ష్మి, శివశంకరమ్మ, షకీనా,ప్రభావతి, రమణ, మంచిల, భవాని పాల్గొన్నారు.


చీరాలలో సమ్మె నోటీసు అందజేస్తున్న ఆశావర్కర్లు

అద్దంకి : ఈనెల 20న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు కోరారు. ఆశాడే సందర్భంగా కాకానిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చినట్లు తెలిపారు.లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఆశా వర్కర్లకు సంక్షేమ పథకాలు, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు లక్ష్మి, ధనమ్మ ,మరియమ్మ, రత్నకుమారి మస్తాన్ బి పాల్గొన్నారు

రేపల్లె : ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి, కనీసవేతనం రూ. 26వేలు ఇవ్వాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల దేశవ్యాప్తం సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ కోరారు. ఈనెల 20న సమ్మెలో తాము పాల్గొంటున్నట్లు తెలుపుతూ రేపల్లె పట్టణం మరియు విశ్వేశ్వరం, మొల్లగుంట పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్స్‌కు ఆశావ్కర్లు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. రేపల్లెలో పట్టణ క్లస్టర్ ఆఫీసర్ రమేష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోగా వారిని బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లు అమలు చేయటం దారుణమన్నారు. ఆశా వర్కర్ల ఒప్పంద జీవోలు విడుదల చేయాలన్నారు. కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌ల రద్దు చేయాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈనెల 20న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశావర్కర్స్ అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.వీరలక్ష్మి, గ్లోరీ, పావని, దేవి సిఐటియు నాయకులు కె.ఆశీర్వాదం పాల్గొన్నారు.


పంగులూరులో నోటీసు అందజేస్తున్న ఆశావర్కర్లు

పంగులూరు: ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశయాలుగా మార్పు చేయాలని, ఒప్పంద జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ బాల రాజేశ్వర్‌కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం కార్యదర్శి సువార్త మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్ సాధనకై ఈనెల 20న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో ఆశా వర్కర్లంతా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు నాగమణి, అనురాధ, కోటమ్మ, పిచ్చమ్మ, మహాలక్ష్మి, రుతమ్మ, అరుణ, వెంకటలక్ష్మి ,సుజాత, నాగ మల్లేశ్వరి, వెంకాయమ్మ, ఏసుమ్మ ,సుజాత, సీత ,తేజశ్రీ, గాంధీ, భారతి, బేబీ, రామాంజమ్మ, సువార్త, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


రేపల్లెలో నోటీసు అందజేస్తున్న ఆశావర్కర్లు, సిఐటియు నాయకులు


అద్దంకిలో సమ్మె నోటీసు అందజేస్తున్న ఆశా వర్కర్లు

చట్టాలపై అవగాహన ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి కాత్యాయని

ప్రజాశక్తి- చీరాల

కార్మికులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని చీరాల జూనియర్ సివిల్ జడ్జి జె. కాత్యాయని తెలిపారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు మేరకు కొత్తపేటలోని కెవిఎస్ఆర్ హ్యాండ్లూమ్స్‌లో కార్మికులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఏ సంస్థలోనైనా 20 మందికి మించి కార్మికులు ఉంటే వారు సంఘాన్ని ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు. యాజమాన్యాలు సరైన కారణాలు చూపకుండా కార్మికులను తొలగించినప్పుడు, వారికి రావలసిన వేతనాలు తగ్గినప్పుడు హక్కుగా కోరే అవకాశం ఉందన్నారు. బార్ అసోసియేషన్ చైర్మన్ రమేష్ బాబు మాట్లాడుతూ కార్మికులు ఎలాంటి సమస్య వచ్చినా చీరాల మండల న్యాయశాఖ దష్టికి తీసుకువచ్చి న్యాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాది జి ఈశ్వర్ రెడ్డి, న్యాయవాదుల సంఘం కార్యదర్శి రవిబాబు, టూ టౌన్ ఎస్ఐ రాంబాబు, కెవిఎస్ఆర్ హ్యాండ్లూమ్ మేనేజర్ రవిబాబు, న్యాయ సేవ అధికార సంస్థ ప్రతినిధులు వీర రాఘవులు, ఇమ్మానుయేల్, పోలీస్ సిబ్బంది, కెవిఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ కార్మికులు పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి

యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి మంగళవారం అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం దిశగా పనిచేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులు సూచించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమం అభివద్ధి ఫలాలు అందించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. యువత ఆయన రంగాలలో మెలుకువలు , శిక్షణ పొందాలని సూచించారు. రానున్న రోజుల్లో 20 లక్షల మందికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. యువత తమలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు శిక్షణ పొందాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాజధాని అమరావతి నిర్మాణం పరుగులు తీస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తుందన్నారు. యువత ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సాంబశివరావు

పిజిఆర్ఎస్ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికే ఫిర్యాదు

కలెక్టర్ వెంకటమురళి



కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పిజిఆర్ఎస్) ద్వారా నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని కలెక్టర్ జె.వెంకటమురళి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలన్నీ పరిష్కరించడానికి ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో నిరాదరణకు గురయ్యే గిరిజన, వికలాంగుల కోసం ప్రతి నెలలో నాలుగో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. జిల్లాస్థాయిలో జరిగే గ్రీవెన్స్‌లో ప్రజలు నేరుగా కలెక్టర్‌ని కలిసి ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వినతిపత్రాల ద్వారా వారి సమస్యలు కలెక్టర్ దష్టికి తీసుకురావచ్చన్నారు. మండల స్థాయిలో తహాశీల్దార్లు, ఎంపీడీవోలకు ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ప్రజలు తమ సమస్యలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి కాల్ సెంటర్ నెంబర్ 1100ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ నెంబర్‌కి కాల్ చేసి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ప్రజలు చేసే ప్రతి ఫిర్యాదును తక్షణమే రిజిస్ట్రేషన్ చేసి.. రశీదు అందజేస్తారన్నారు. ఫిర్యాదుదారుడి సమస్య పరిష్కారం అవ్వగానే మీ సమస్య పరిష్కారం అయ్యిందంటూ తెలుగులోనే ఫిర్యాదుదారుడికి ధ్రువీకరణ పత్రాలు అందజేయాలన్నారు.

మన మిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాట్సాప్ గవర్నెన్స్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సుమారు 200 ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ మొబైల్ నెంబర్ నుండి వాట్సాప్ నెంబర్ 91 9552300009కు హాయ్ అని పంపి సేవలను పొందవచ్చని ఆయన వివరించారు.



టెన్నిస్ కోర్టును ప్రారంభిస్తున్న ఎస్పీ దామోదర్, ఏఎస్పీలు

పోలీసు అధికారులకు శారీరక, మానసిక ఉల్లాసం అవసరం

- ఎస్‌పి ఏఆర్ దామోదర్
- ఆధునీకరించిన టెన్నిస్ కోర్టు ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విధి నిర్వహణలో నిత్యం ఒత్తిడికి గురయ్యే పోలీసు అధికారులు, సిబ్బందికి శారీరక, మానసిక ఉల్లాసం ఎంతో అవసరమని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ తెలిపారు. ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఆధునీకరించిన టెన్నిస్ కోర్టును మంగళవారం ఎస్‌పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఆధునీకరించిన టెన్నిస్ కోర్ట్ పోలీసు సిబ్బందికి ఒక మంచి విరామ ప్రదేశంగా ఉపయోగపడుతుందని, అధికారులు, సిబ్బంది వారి సహచరులతో కలిసి ఆడుతూ ఒత్తిడిని తగ్గించుకోవచ్చన్నారు. క్రీడలు శారీరక దఢత్వాన్ని పెంచడమే కాకుండా, మానసిక ఏకాగ్రతను, వ్యూహాత్మక ఆలోచనను మెరుగుపరుస్తోందన్నారు. ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్యలు, ఫిట్‌నెస్ సమస్య ఉన్నా తమను సంప్రదించవచ్చని, పోలీస్ క్లినిక్ డాక్టర్స్ ఫిట్నెస్ నిపుణుల సాయంతో తగిన సలహాలు ఇస్తామన్నారు. భవిష్యత్తులో సిబ్బంది సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని ఎస్‌పి దామోదర్ తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి అశోక్‌బాబు, ఎఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కెవి.రాఘవేంద్ర, ఆర్ఐలు రమణా రెడ్డి, సీతారామిరెడ్డి, ఏఆర్ ఎస్ఐలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై

బాధ్యతాయుతంగా పనిచేయండి

- రెవెన్యూ సదస్సుల అర్జీలపై సమగ్ర ఆడిట్
- అధికారులకు కలెక్టర్ అన్సారియా ఆదేశం



ఆర్డీవో లక్ష్మీప్రసన్నతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల పరిష్కారానికి పూర్తి బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పనిచేయాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సమావేశమై రెవెన్యూ సదస్సు లు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) లో వచ్చిన అర్జీల పరిష్కారం, జిల్లా లో వివిధ ప్రాజెక్ట్స్ కు సంబంధించిన భూ కేటాయింపుల ప్రతిపాదనలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువగా రెవెన్యూ సమస్యలపై అర్జీలు వస్తున్నాయని, వచ్చిన అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్యను అర్థం చేసుకొని అనాలసిస్ చేసి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. జిల్లాలో గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్ లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలపై క్షేత్ర స్థాయి ఆడిట్ ను సక్రమంగా నిర్వహించాలన్నారు. అర్జీల పరిష్కారం లో భాగంగా క్షేత్ర స్థాయిలో ఎండార్స్మెంట్ వేసిన వాటిని పరిష్కారం చూపిన విధానం సక్రమంగా ఉందా, లేదా అనే విషయమై సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు ప్రత్యేక శ్రద్దతో పరిశీలించాలన్నారు. ముఖ్యంగా రీ ఓపెన్ అర్జీలపై ప్రత్యేక దష్టి సారించి సక్రమంగా ఎండార్స్మెంట్ చేశారా లేదా పరిశీలన చేయాలని కలెక్టర్ ఆర్డీవోలను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో సంబంధిత అర్జీదారులు సంతృప్తి చెందారా.? లేదా.? పరిశీలన చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో నెలకొని వున్న రెవెన్యూ సమస్యల వివరాలను, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామాల వారీగా నివేదికను వెంటనే సమర్పించాలని కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా లో వివిధ శాఖల అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించి భూ కేటాయింపులపై వచ్చిన ఆర్జీలను పరిశీలన చేసి వెంటనే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు కె.లక్ష్మీ ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి భరద్వాజ్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని 'న్యాయదేవత'కు వినతి



వినతిపత్రం ఇస్తున్న సిహెచ్ఒలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ 'న్యాయదేవత' వేషధారణలో ఉన్న యువతికి వినతిపత్రం ఇచ్చి.. నిరసన తెలిపారు. సిహెచ్ఒ లు చేపట్టిన సమ్మె(నిరసన) మంగళవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ అండ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ సలహాదారుఎ రామకష్ణ మాట్లాడుతూ గడిచిన రెండేళ్లుగా వేతనాలకు ఎన్నో ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నామన్నారు. నిబంధనలు ప్రకారం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆందోళన చేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. నిబంధనలు పక్కాగా ఉన్నప్పటికీ అమలు చేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. నిర్దిష్టమైన జాబ్‌చార్ట్‌ను, 23 శాతం జీతం పెంపుదల, క్లినిక్‌ల అద్దె బకాయిలు, పెండింగ్ ఇన్సెంటివ్, క్లినిక్ లలో శుభ్రం పారిశుధ్యం కోసం 'కంటిన్జెంట్ వర్కర్' నియమించాలని డిమాండ్ చేసారు. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వం ప్రత్యేక దష్టిసారించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో ఏపీఎంసీఏ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం రాజేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్ జీవనజ్యోతి, జిల్లా సెక్రెటరీ ప్రసన్న, రమేష్, దీప్తి, కామేష్, రామాంజనేయులుతో పాటు జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

శిరీష కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా

చెక్కు అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పిడుగుపాటుకు గురై మరణించిన నూకసాని శిరీష కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఎక్స్‌గ్రేషియా చెక్కును ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మంగళవారం అందజేశారు. ఇటీవల ఒంగోలు మండలం, పెద్ద దేవరంపాడు గ్రామంలో జరిగిన పిడుగుపాటు కారణంగా వడ్లమూడి వెంకటేశ్వర్లు భార్య నూకసాని శిరీష ఆకస్మికంగా మృతి చెందారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎక్స్ గ్రేషియా చెక్కును ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత లబ్ధిదారునికి అందించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ వాసు, కలెక్టరేట్ మేజిస్ట్రియల్ సూపరింటెండెంట్ సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల స్కాంపై విచారణ జరిపించాలి..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బిసి కార్పొరేషన్ కుట్టుమిషన్ల పంపిణి మరియు శిక్షణ లో రూ.245 కోట్ల స్కాంపై విచారణ జరిపించాలని వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుంపా రవణమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఒంగోలు నియోజకవర్గ మహిళా విభాగం ఇన్‌ఛార్జి బడుగు ఇందిర, ఎస్సీ సెల్ అధ్యక్షులు పేరం ప్రసన్నలతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 9 నెలల కాలంలో అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్ల కొనుగోళ్ళ లో భారీ అక్రమాలు చోటు చేసుకున్నాయని, కోట్ల రూపాయలు అవినీతి చోటు చేసుకుందని, అవినీతి విషయం లో విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. సమావేశంలో గోనుగుంట రజని, ముప్పరాజు జ్యోతి, లక్ష్మిప్రసన్న, టి.మాధవి, పి.రాజేశ్వరి, కె.సంధ్య, కె.గోవిందమ్మ, గాయం సావిత్రి, బి.రవణమ్మ, ఎస్ రవణమ్మ, కె.రజని, ఎం సంధ్య, దుంపా నాగలక్ష్మి, కె.లక్ష్మి, గోనెల మేరికుమారి పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి

సమ్మర్ క్యాంపులు అవసరం

ఏపిపిఎస్‌ఏ రాష్ట్ర వైస్ చైర్మన్ పి.ప్రకాష్‌బాబు



మాట్లాడుతున్న పి.ప్రకాష్‌బాబు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మాటలను విద్యార్థులు వినాలని, సజనాత్మకమైన ఆలోచన కలిగి ఉండాలని ఎపిపిఎస్ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ప్రకాష్‌బాబు అన్నారు. ఒంగోలు స్థానిక ఎల్‌బిజి భవన్‌లో నిర్వహిస్తున్న 'చిల్డ్రన్ సమ్మర్ క్యాంపు' రెండో రోజు కార్యక్రమంలో ప్రకాష్‌బాబు బాలలకు నీతి కథలు బోధించారు. కేవలం పాఠశాల అభ్యాసన వల్ల మాత్రమే విద్యార్థులు అభివద్ధి కాలేరని, తల్లిదండ్రులు, మేధావులు, సమాజాభివద్ధి కాముకులు పిల్లల ఎదుగుదలకు సహకరించాలని సూచించారు. సమ్మర్ క్యాంపులు మానసిక ఉల్లాసానికి, విద్యార్థుల అభివద్ధికి బాగా ఉపయోగపడతాయని అన్నారు.క్యాంపు నిర్వాహకులను ఆయన అభినందించారు.కాగా పాఠశాలలలో డ్రాయింగ్ నేర్పించని లేని తరుణంలో 'ఫ్రీడమ్ బర్డ్ సంస్థ' నిర్వాహకులు మాల్యాద్రి చిరుప్రాయంలో డ్రాయింగ్ నేర్చుకోవడంవల్ల ప్రయోజనాలను వివరించారు.బొమ్మలు గీయడంలో మెళుకువలు నేర్పారు. అంతే గాకుండా, పర్యావరణం, పెరటి మొక్కల పెంపకం, ప్రకతి వ్యవసాయం పట్ల బాలలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి ఇంద్రజ్యోతి, మ్యాజిక్ రామన్, వీరాస్వామి,సి హెచ్ వినోద్ విద్యార్థులకు దేశభక్తి గేయాలు, ఆటలు నేర్పించారు. వేసవి శిబిరానికి యోగా టీచర్ జి.బాలసుబ్రమణ్యం సహకారం అందించారు.



డ్రాయింగ్‌పై శిక్షణ ఇస్తున్న నాయుడు మాల్యాద్రి



జాతీయ అవార్డు అందుకుంటున్న రంగారావు

రంగారావుకు జాతీయ అవార్డు

ప్రజాశక్తి- చెరుకుపల్లి

చెరుకుపల్లి మండలానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇంకొల్లు రంగారావు జాతీయ పూర్ణకుంభం అవార్డును అందుకున్నారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన తెలుగు వెలుగు సాహితీ సేవా సంస్థ ఉగాది పురస్కార అవార్డుల ప్రధానోత్సవంలో రంగారావుకు జాతీయ పూర్ణకుంభం అవార్డు అందజేసి సత్కరించారు. గతంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన ఇంకొల్లు రంగారావు జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు. విద్యారంగంలో విశేష ప్రతిభ కనబరిచి విద్యార్థులకు విశేష సేవలు అందించారు. ఈయన ప్రతిభకు గుర్తింపుగా జాతీయ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా రంగారావును మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు అభినందించారు.



పేదలతో మాట్లాడుతున్న కమిషనర్

పి4 సర్వేను పూర్తి చేయాలి

ప్రజాశక్తి -బాపట్ల

పేదరిక నిర్మూల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి4 సర్వేలో భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి తెలిపారు. పి 4 సర్వేలో భాగంగా పట్టణంలోని మూడో వార్డు రాజీవ్ నగర్‌లో నిరుపేద కుటుంబాలను ఆయన మంగళవారం స్వయంగా సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా ఉన్న కాలంలో నారా చంద్రబాబు నాయుడు బాపట్ల పర్యటనలో భాగంగా రాజీవ్ నగర్‌లో యానాదులు నివసించే ప్రాంతాన్ని సందర్శించారు. వారికి పక్కా గహాలు నిర్మించి ఇవ్వాలని అప్పట్ చంద్రబాబు నాయుడు సూచించారు. ఈ మేరకు కుటుంబ వివరాలు, సామాజిక ఆర్థిక స్థితిగతుల కు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో ఉన్నారు. సచివాలయ సిబ్బందికి తగు సమాచారాన్ని తెలియజేయాలని కమిషనర్ కోరారు. ఈ ప్రాంతంలో సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి ని ఆదేశించారు.

నేత్రదానం

ప్రజాశక్తి-ఇంకొల్లు



ఏసుబాబు (ఫైల్)

నాగులుప్పలపాడు మండలం ఎం.ముప్పాళ్ల గ్రామానికి చెందిన కల్లూరి ఏసుబాబు (40) అనారోగ్యంతో మతి చెందాడు. ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. గుంటూరు పెదకాకాని శంకర నేత్రాయం వైద్యులు ఎం.ముప్పాళ్ల గ్రామానికి వచ్చి ఏసుబాబు కార్నియాను సేకరించారు. నేత్రదానికి సహకరించిన ఏసుబాబు కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్లు పార్వతమ్మను రోటరీ అవయువ దాన కమిటీ సభ్యులు అభినందించారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన ఉండాలి

సిడిపిఒ విజయలక్ష్మి

ప్రజాశక్తి- వేమూరు

కిశోర బాలికలు తమ వ్యక్తి గత పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని అమృతలూరు సిడిపిఒ విజయలక్ష్మి తెలిపారు.కొల్లూరు, చుండూరు మండలం మోదుకూరు గ్రామాలలో కిశోర వికాసం పై మంగళవారం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ కిశోర బాలికలు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, మునగ ఆకు అధికంగా తీసుకోవడం ద్వారా రక్తహీనత తగ్గి అధిక పోషకాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ విజయ రాణి, సెక్టార్ సూపర్‌వైజర్లు పి. నాగరాజుకుమారి, విజయలక్ష్మి, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె : కిశోర బాలికా వికాసం ద్వారా బాలికలు తమ హక్కుల గురించి అవగాహన పెంచుకోవచ్చునని సిడిపిఒ ఎం సుచిత్ర తెలిపారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో రేపల్లె మండలం, నగరం మండలం మరియు రేపల్లె మున్సిపాలిటీలో కిశోర బాలికా వికాసం సమ్మర్ కాంపెయిన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ సుచిత్ర మాట్లాడుతూ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్‌లో భాగంగా కిశోర బాలికల సాధికారత కోసం శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల నిర్వహణ నిరోధక చట్టం, టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలిగే అనర్థాలను గురించి వివరించారు. మహిళల ఆరోగ్యం ,పోషణ రుతుక్రమంలో పాటించాల్సిన శుభ్రత తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాంచారమ్మ, ఎస్. సువర్ణ, ఎం. వెంకరమణ, పద్మ,అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



వేమూరులో అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్ వైజర్లు



రేపల్లెలో మాట్లాడుతున్న సిడిపిఒ సుచిత్ర

మేదరమెట్ల : మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికా వికాసం సమ్మర్ క్యాంపెయిన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఒ కృష్ణకుమారి, సూపర్ వైజర్ ఇందిర, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వేటపాలెం : బాలికలు కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సబ్జాపుష్పవల్లి తెలిపారు. వేటపాలెం సెక్టర్ పరిధిలో కిశోర బాలికా వికాసం శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ శ్రీదేవి, అంగన్‌వాడీలు బుల్లెమ్మాయి, సుప్రభ, నాగేశ్వరి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు

'సెయింట్ ఆన్స్'లో

ఎపి ఇసెట్ -2025 పరీక్షలు

ప్రజాశక్తి-వేటపాలెం



పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎపిఇసెట్ -2025 పరీక్షలు మంగళవారం ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామ కష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఎపి ఇసెట్ -2025 పరీక్షలు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ తరుపున జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యునివర్సిటీ అనంతపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ పరీక్షకు ఉదయం 245 మంది విద్యార్థులకు 239 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 118 మందికి గానూ 112 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు ఎపి ఇసెట్ -2025 పరీక్షలకు హాజరైన విద్యార్థులకు తల్లి తండ్రులకు, సంరక్షులకు చల్లటి నీరు, మజ్జిగ అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.



మాట్లాడుతున్న పీడీ రాధామాధవి

అంగన్‌వాడీ కేంద్రాలను

పరిశుభ్రంగా ఉంచాలి : పీడీ

ప్రజాశక్తి-ఇంకొల్లు

అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి తెలిపారు. ఇంకొల్లు ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒ ఝాన్సీ ఆధ్వర్యంలో మంగళ వారం ప్రాజెక్టు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ రాధా మాధవి మాట్లాడుతూ అంగన్ వాడీ కార్యకర్తలకు పలుసూచనలు, సలహాలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను నిర్ణీత సమయానికి తెరవాలన్నారు. అనంతరం కిశోర వికాసం రిజిస్టర్లు అంగన్‌వాడీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు వాణిశ్రీ, బేబీ,సుమలత, హిమబిందు, సునీత, ఉష, వాణి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

బౌద్ధ స్థూపం అభివృద్ధి జరిగేనా..?

ప్రజాశక్తి- భట్టిప్రోలు

భారతదేశంలోనే అతి ప్రాచీనమైన భట్టిప్రోలులోని బౌద్ధ స్తూపర అభివృద్ధిపై ప్రజలలో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఎంతో చరిత్ర కలిగిన ఈ బౌద్ధ స్తూపాన్ని నిత్యం వివిధ ప్రాంతాలకు బౌద్ధ భిక్షువులు సందర్శిస్తుంటారు. స్తూపం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రేపల్లె మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు ఆధ్వర్యంలో ఆనాటి పురావస్తు శాఖ డైరెక్టర్ ఈ స్తూపం అభివద్ధికి చర్యలు చేపట్టారు. స్థూపానికి పూర్వ ఆకతిని తీసుకువచ్చేందుకు సుమారు రూ.20 లక్షలు నిధులు వెచ్చించారు. పత్యేకంగా ఇటుక రాళ్లను తయారు చేయించి నిపుణులతో స్తూపం పూర్వ ఆకతిని నిర్మించారు. అనంతరం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు విజయం సాధించారు. ఆయన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా కొనసాగారు. ఆ సమయంలో బౌద్ధ స్తూప అభివద్ధికి నిధులు కేటాయించారు. స్తూపం ప్రక్కన ఉన్న చెరువులో



నిలిచిపోయిన ధ్యాన బుద్ధ విగ్రహ నిర్మాణ ప్రాంతం ఇదే

బోటు షికారు ఏర్పాటుకు, స్థూప వెనుక భాగంలో చెరువులో ధ్యాన బుద్ధ విగ్రహ నిర్మాణాన్ని చేపట్టి బౌద్ధ స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా సిద్ధంగా మార్చేందుకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. ఆ నిధులతో చెరువులో జానపద విగ్రహ నిర్మాణానికి ప్రత్యేక భవనాన్ని సిద్ధం చేశారు. ఈ భవనం పై సుమారు 50 అడుగుల ధ్యాన బుద్ధ విగ్రహం ఏర్పాటు చేసి విగ్రహం కింద కమ్యూనిటీ భవనాన్ని రూపొందించి దానిలో పర్యటనకు వచ్చే బౌద్ధ భిక్షువులు, పాలకుర్తియాలు ప్రార్థన కార్యక్రమాలకు అవసరమైన కమ్యూనిటీ భవనాన్ని రూపొందించాలని అప్పట్లో భావించారు. ఈ క్రమంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. బౌద్ధ స్తూపం అభివద్ధికి ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. దీంతో అభివృద్ధి పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో బౌద్ధ స్తూప అభివృద్ధి జరుగుతుందని ప్రజల్లో ఆశలు రెకెత్తుతున్నాయి.

ధ్యాన బుద్ధ విగ్రహ నిర్మాణం చేపట్టి ఉత్సవాలు నిర్వహించాలి

బౌద్ధ స్తూపం అనుసంధానంగా చేపట్టిన జ్ఞానబద్ధ విగ్రహాన్ని నిర్మించి బౌద్ధ బిక్షకులకు అవసరమైన సామాజిక భవనాన్ని సిద్ధం చేయాలని, స్తూపం ప్రక్కనున్న చెరువును అభివద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరుతూ ఇటీవల అంబేద్కర్ వాదులు, బుద్ధిష్టులు జిల్లా కలెక్టర్ కలిసి వినతిపత్రం అందజేశారు.దీంతో కదిలిన జిల్లా యంత్రాంగం బౌద్ధ స్తూపాన్ని పరిశీలించారు. దీంతో స్తూపం అభివద్ధి జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఈ స్థూపాన్ని పూర్తిస్థాయిలో అభివద్ధి చేస్తే భట్టిప్రోలు పర్యాటక ప్రాంతంగా వెలుగొందటంలో అతిశయోక్తి లేదు. ఆ దిశంగా బౌద్ధ స్తూప అభివద్ధికి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో

తెలుగు మీడియం లేకపోవడం శోచనీయం

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి- బాపట్ల

మొట్ట మొదటి భాషా సంయుక్త రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచీకరణ విధానాన్ని అమలు చేస్తున్న పాలకులు తెలుగు మీడియం లేకుండా చేయటం దారుణమని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు విమర్శించారు. ప్రాచీన భాషగా విరాజిల్లిన తెలుగు భాష పాఠశాలలో నేర్చుకునే విధానం లేకపోవడం తీవ్ర ఆక్షేపణీయమన్నారు. బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో యుటిఎఫ్ కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఏ మీడియం చదువుకోవాలో స్వేచ్ఛ పిల్లలకు ఉండే విధానం ఉండాలన్నారు. ఇటీవల 10వ తరగతి పరీక్షల్లో సుమారు 60వేల మంది విద్యార్థులు మాత్రమే తెలుగు మీడియంలో పరీక్ష రాశారనే అంశాన్ని విద్యాశాఖ గుర్తించాలన్నారు. జీవో 117 రద్దుకు ముందు ఉన్న విద్యావిధానాన్ని అమలు చేయాల్సి ఉందాన్నరు. జీవో117కు మార్పులు మాత్రమే చేస్తున్నట్లుందన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం జరిపే చర్చల్లో సమాంతర మీడియాలు కొనసాగించాలన్నారు. ఉన్నత పాఠశాలలో 1:45 ఆధారంగా సెక్షన్ ఉండాలన్నారు. మోడల్ ప్రైమరీ పాఠశాలలను స్వాగతిస్తూనే మిగిలిన ప్రాథమిక పాఠశాలను యదాతథంగా కొనసాగించాలని యుటిఎఫ్ డిమాండ్ చేసినా ఆచరణ లో దీనికి భిన్నంగా విద్యాశాఖ కసరత్తు చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మోడల్ ప్రైమరీ పాఠశాలలను ,ఉన్నత పాఠశాలలుగా అభివద్ధి చేస్తూ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె. శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు , రాష్ట్ర ప్రచురణ విభాగం చైర్మన్ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ విద్యారంగ సంస్కరణ పేరుతో ప్రస్తుతం పాఠశాల విద్యాశాఖ చేస్తున్న కసరత్తు వల్ల ప్రాథమిక పాఠశాలల వ్యవస్థ బలహీనమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయడానికి తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యాయులు ఉద్యమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్చుకోవటానికి ప్రతి ఉపాధ్యాయుడు డోర్ టు డోర్ క్యాంపెన్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా పాపారావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉపాధ్యక్షుడు బిక్షాల బాబు ,కోశాధికారి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ,రాష్ట్ర కౌన్సిలర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



వీల్ చైర్స్ అందజేస్తున్న రోటరీ క్లబ్ నాయకులు

వీల్ చైర్స్ అందజేత

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో స్థానిక రోటరీ భవన్ దగ్గర వికలాంగులకు మంగళవారం వీల్ చైర్లు అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల లైమ్ సిటీ ,రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ,షార్ ప్రాజెక్టు వారి ఆర్థిక సహకారంతో వీల్ చైర్లు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్ష కార్యదర్శులు షేక్ కాలేషా వలి, డాక్టర్ బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొండ మంజులూరు హైస్కూల్‌కు చెందిన ఓ విద్యార్థి, మరోమహిళకు వీల్ చైర్స్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు చైర్మన్ చిలుకూరి వీర రాఘవయ్య, జాగర్లమూడి సుబ్బారావు, రాయని రామారావు, గుర్రం ఆంజనేయులు, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, పోతిని ప్రసాద్, కాసింఖాన్, రాఘవరెడ్డి ,వి. నరసింహారావు, రావూరి శ్రీనివాసరావు, కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దాతలు

విరాళం అందజేత

ప్రజాశక్తి-అద్దంకి

సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి మదమంచి తిమ్మనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రమంలో మారుతి భవన్‌లో గదులు ఆధునీకరణకు దాతల సహాయ సహకారాలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా అద్దంకి పట్టణానికి చెందిన మారుతి ఫ్యాషన్స్ యజమాని షేక్ రఫీ దంపతులు తమ వంతు విరాళాన్ని కమిషనర్‌కు మంగళవారం అందజేశారు. అనంతరం దాతలను సన్మానించారు. ఈ సందర్భంగా తిమ్మనాయుడు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కోటా గిరిధర్ కిషోర్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మెడికల్‌ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు

అవహేళనగా మాట్లాడం తగదు

ఎఎన్ఎంలు, సూపర్ వైజర్ల నిరసన

ప్రజాశక్తి –పంగులూరు

నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న ఎఎన్ఎంలు, సూపర్ వైజర్లను అవహేళన, తక్కువ చేసి మాట్లాడటం తగదని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం నిరసన తెలిపారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ఈ మేరకు మెడికల్ ఆఫీసర్ బాల రాజేశ్వరికి వినతిపత్రం ఇచ్చారు. నెల్లూరు జిల్లాలో ఒ సిహెచ్ఒ ఎఎన్ఎంలు, సూపర్‌వైజర్‌పట్ల అనుచితంగా వ్యవహరిస్తూ అపహేళనగా మాట్లాడినట్లు వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.తమ విద్యార్హతలు తక్కువని, జీతం ఎక్కువ వస్తుందని మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండి, వారి ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా పనిచేసే తమను ఈ విధంగా మాట్లాడటం మంచి కాదన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిహెచ్ఒ భారతి, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, సూపర్ వైజర్లు హరిబాబు ,రమాదేవి, ఎంపిహెచ్ఎలు జానకి, శేష కుమారి, రామాంజమ్మ, మరియమ్మ, రాజారెడ్డి ,సతీష్, మంగమ్మ ,మాణిక్యం, అనంతలక్ష్మి, రేణుక, లలిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న దాతలు

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-పర్చూరు

రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని పోతుకట్ల గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దివ్య ఆరాధన మహోత్సవం సందర్భంగా రోటేరియన్ పోలిశెట్టి చంద్రశేఖర రావు కుటుంబ సభ్యులు గత రెండు రోజులుగా అల్పాహారము, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను స్థానిక టిడిపి నాయకుడు, గ్రామ మాజీ సర్పంచి మానం హరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు తమ గ్రామ ప్రజల తరపున హరిబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తోకల కష్ణమోహన్, కోమటి ఆంజనేయులు, సభ్యులు పోలిశెట్టి చంద్రశేఖరరావు, నాగబైరుడి శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ అధ్యక్షుడు ప్రత్తిపాటి వీరయ్య, గోరంట్ల కృష్ణారావు, ఎర్ర సత్యనారాయణ, చీదేళ్ల నరసింహారావు పాల్గొన్నారు.

సిడిమాను ఉత్సవాలు

ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

రేపల్లె డిఎస్‌పి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - నిజాంపట్నం

గ్రామ దేవత శ్రీమొగదారమ్మ తల్లి శిడిమాను ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పోలీసు సిబ్బందికి సహకరించాలని రేపల్లె డిఎస్‌పి ఆవుల శ్రీనివాసరావు తెలిపారు. నిజాంపట్నం గ్రామ దేవత శ్రీ మొగదారమ్మ తల్లి శిడిమాను ఉత్సవాలు సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌సి మాట్లాడుతూ శిడిమాను ఉత్సవాలకు వచ్చే భక్తులకు, మహిళలకు, చిన్న పిల్లలకు, వద్ధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. శిడిమాను ఉత్సవాల సందర్భంగా ఊరేగింపు సమయంలో గజ్జలు, కర్రలు, ఆయుధాలు లాంటివి తీసుకురాకూడదని తెలిపారు. ఎవరైనా తీసుకువస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాలను ఎప్పటికప్పుడు పరిశీలించడానికి సీసీ కెమెరాలు, డ్రోన్ల లాంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే చర్యలు చేపట్టిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రేపల్లె రూరల్ సిఐ సురేష్ బాబు, నిజాంపట్నం ఎస్ఐ కె.తిరుపతిరావు, దేవస్థానం కమిటీ చైర్మన్ కన్నా శ్రీనివాసరావు, బోటు యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, మొగదారమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డిఎస్‌పికి ఎఎస్‌పిగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-బాపట్ల



బాపట్ల డిఎస్‌పి గోగినేని వీరాంజనేయులుకు అడిషనల్ ఎస్‌పిగా ఉద్యోగోన్నతి పొందారు. ఈ మేరకు పోలీసు ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు డిఎస్‌పి కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఎఎస్‌పిగా ఉద్యోగోన్నతి పొందిన రామాంజనేయులును పలువురు అభినందించారు.



వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ఉన్నతస్థాయి అధికారులనే
ధిక్కరిస్తే ఎలా.?

- ఇలాంటి వారి వల్ల మొత్తం వ్యవస్థే గాడి తప్పే అవకాశం
- నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు
- వైద్యాధికారులకు కలెక్టర్ తమీమ్అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'ఉన్నత స్థాయి అధికారులనే ధిక్కరించే స్థాయిలో సిబ్బంది ఉంటే మీరేం చేస్తున్నట్లు? ఇలాంటి వారి వల్ల మొత్తం వ్యవస్థే గాడి తప్పే అవకాశం ఉంది.. నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోండి' అని కలెక్టర్ తమీమ్అన్సారియా దిశా నిర్దేశం చేశారు. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి హాజరవుతున్న సమయం, వారి పనితీరుపై పటిష్ట పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు. జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ ఆసుపత్రుల పనితీరుపై మంగళవారం ప్రకాశం భవనంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రుల వారీగా పనిచేస్తున్న సిబ్బంది ఖాళీలు, రోజువారీ కార్యక్రమాలు, అందిస్తున్న సేవలు, ల్యాబరేటరీ, ఎక్స్‌రే స్కానింగ్, ఈసిజి, బ్లడ్ బ్యాంకు, డయాలసిస్, విద్యుత్ జనరేటర్, మరమ్మతులు/ఇతర నిర్మాణ పనులు, ఎన్టీఆర్ వైద్య సేవ క్లెయిమ్స్ పరిష్కార తీరు వంటి అంశాలలో పురోగతిపై ఈ సందర్భంగా కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను, సిబ్బందిని సమర్ధవంతంగా వినియోగించుకుంటూ రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత సంబంధిత ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. పద్ధతి సరిగా లేని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. 'విధులు నిర్వహించకుండా ఆసుపత్రికి వచ్చాం, ఎఫ్ఆర్ఎస్ వేసి వెళ్లిపోతామనే ధోరణితో ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకోవాలి' అని ఆదేశించారు. ముందుగా కౌన్సెలింగ్ ఇవ్వాలని, అయినా పద్ధతి మార్చుకోకపోతే చూస్తూ ఊరుకోవద్దన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో సిబ్బంది, వైద్యుల నిర్లక్ష్యం ఎంత మాత్రం సహించబోనని హెచ్చరించారు. సమావేశంలో డిసిహెచ్ఎస్ శ్రీనివాసనాయక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్ హేమంత్, ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చర్యలు

- అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి
- మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర..స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని సూచించారు. మంగళవారం నాడు మండలంలోని తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీవోలు, ఈపీఆర్డీవోలు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామాల వారీగా మంత్రి స్వామి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో నీటి సరఫరా, విద్యుత్, సీసీ రోడ్లు, పారిశుద్ధ్యం, డ్రెయిన్లు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ పాడైపోయిన మోటార్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క గ్రామంలో నీటి సమస్య ఉండకూడదన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించాలన్నారు. సైడ్ కాలువలు, డ్రెయిన్లలో పూడిక తీసి.. ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సమావేశంలో ఎంపిడిఒలు ఆర్.దేవసేనకుమారి, ఎం.వి.రమణమూర్తి, జయమణి, సుజాత, రామాంజనేయులు, జగదీష్, ఆయా మండలాల ఈఓఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యుయస్ డిఈ వేణుగోపాలరావు, ఆర్‌డబ్లుయస్ ఏఈలు వెంకటేశ్వరరావు, పౌల్ రాజ్, రమేష్, మహేంద్రారెడ్డి, కిషోర్ బాబు, జయపాల్ పాల్గొన్నారు.

సాల్ట్ భూములకు మార్కెట్ ధరలను నిర్ణయించాలి..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఉన్న సాల్ట్ భూములను పరిశీలించి, వాటికి మార్కెట్ ధరలను నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సాల్ట్ భూముల పరిశీలన, ధరల నిర్ధారణపై అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమావేశం నిర్వహించారు. సాల్ట్ భూములు ఉన్న ప్రాంతాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇందు కోసం జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో డిఆర్ఒ గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

చిన్నారులు క్రీడాతత్వాన్ని పెంపొందించుకోవాలి

సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎస్‌పి దామోదర్



సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభంలో భాగంగా టగ్ ఆఫ్ వార్‌లో ఎస్పీ దామోదర్, ఏఎస్పీ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

చిన్నారులు క్రీడాతత్వం, పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలలో దాగిఉన్న క్రీడా నైపుణ్యతను వెలికితీసి ప్రోత్సహించాలని సూచించారు. ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ సమ్మర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోచింగ్ క్యాంప్‌ను ఎస్‌పి ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో భాగంగా మొదట జిల్లా ఎస్‌పి ఫుట్ బాల్ ఆడి ప్రారంభించారు. తరువాత ఎస్‌పి స్వయంగా పిల్లలతో కాసేపు టగ్ ఆఫ్ వార్ ఆడి అలరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి జూన్ 6 వరకు క్యాంప్ జరుగుతుందని, ప్రతిరోజు ఉదయం 6.30 నుండి 8.30 గంటల వరకు, సాయంత్రం 4.30 నుండి 6.30 వరకు పలు రకాల ఆటలలో శిక్షణ ఇస్తారన్నారు. సమ్మర్ క్యాంప్‌లో పాల్గొనేందుకు పోలీస్ పిల్లలు, ఇతర విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నామని ఎస్‌పి తెలిపారు. సమ్మర్ క్యాంపులో ఫుట్ బాల్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, రన్నింగ్, యోగా, ఇతర క్రీడలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ క్యాంపు హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర, పోలీస్ చిల్డ్రన్స్ కమిటీ ప్రెసిడెంట్, వివిధ రంగాలలోని జాతీయ క్రీడాకారులు పిల్లలకు శిక్షణ ఇవ్వనున్నారన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి అశోక్ బాబు, ఎఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఏఆర్ ఎస్ఐలు పాల్గొన్నారు.

అందరం ప్రజా సేవకులమే..

- ప్రజలకు జవాబుదారీగా ఉండాలి
- అధికారులు, కార్పొరేటర్లు సమన్వయంతో ముందుకు సాగాలి
- చెత్త పన్ను వసూలు చేస్తే కఠిన చర్యలు
- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ గంగాడ సుజాత, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎమ్మెల్యే, కార్పొరేటర్, మున్సిపల్ అధికారులు ఎవరైనా అంతా ప్రజా సేవకులమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు సూచించారు. ఒంగోలు నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో కౌన్సిల్ సాధారణ సమావేశం మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్‌తో పాటు టిడిపి, జనసేన, వైసిపి కార్పొరేటర్లు హాజరయ్యారు. ఉదయం 11.50 గంటలకు మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన కౌన్సిల్ ప్రారంభమైంది. ఎజెండాలోని 124 అంశాలను సభ్యుల ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

ప్రధానంగా నగరంలో పారిశుధ్యం, తాగునీరు, అభివృద్ధి పనులపై కొందరు కార్పొరేటర్లు ప్రధానంగా చర్చించారు. కొన్ని డివిజన్లలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, చెత్తాచెదారం సేకరణలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తున్నారని కార్పొరేటర్లు ఆరోపించారు. కొన్ని ఏరియాల్లో చెత్త సేకరణ చేసే వారు రూ.50 నుండి రూ.100 అడుగుతున్నట్లు కార్పొరేటర్లు షేక్ ఇమ్రాన్, చింతపల్లి గోపీచంద్ కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వంలో చెత్త సేకరణ పన్ను ఉండేదని, కూటమి ప్రభుత్వంలో అలాంటిదేమి లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చెత్త పన్ను వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు.

జీతాలు తీసుకొని టైం పాస్ చేస్తే కుదరదు

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ప్రతి నెలా జీతాలు తీసుకుంటూ పనులు చేయకుండా టైం పాస్ చేస్తే కుదరదని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్నా ఒంగోలులో పారిశుధ్య నిర్వహణ ఇంకా అధ్వానంగా ఉందన్నారు. డివిజన్‌లో పని చేసే కొందరు పారిశుధ్య కార్మికులు విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారన్నారు. ఎక్కడ మస్టర్లు వేస్తున్నారో, వారు ఎక్కడ పని చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్లు తప్పని సరిగా పనులుపై నిత్య పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఒంగోలులో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని, దీంతో నిర్ణీత గడువులో పనులు మొదలుపెట్టని కాంట్రాక్టర్లను హెచ్చరించాలన్నారు. మారకపోతే ఆయా కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని కమిషనర్‌కు సూచించారు. ఒంగోలులో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి గుండ్లకమ్మ నుండి ఒంగోలుకు పైప్ లైన్‌ను పూర్తి చేసేందుకు అమృత్ 2.0లో నిధులు కేటాయింపులు జరుగుతాయన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేసి.. ఒంగోలులో ప్రతి రోజూ మంచినీటిని అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. శివారు ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉంటే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. ఒంగోల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నగర అభివృద్దే ధ్యేయంగా ప్రజలకు జవాబుదారీగా ఉంటూ కార్పొరేటర్లు, మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే దామచర్ల సూచించారు.

బాధ్యతగా పనిచేయాలి

- ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్

మున్సిపల్ యంత్రాంగం బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందని సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ సూచించారు. కార్పొరేటర్లతో సమన్వయంగా ఉంటూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుగా సాగాలని సూచించారు. సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని ఉన్న ఒంగోలులో డివిజన్లలో అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలని కోరారు.

కార్యక్రమంలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, టిడిపి, జనసేన, వైసిపి కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారంలో ఉన్నా పనులు జరగట్లేదు..

38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్



ఎన్‌డిఏ కూటమిలో జనసేన భాగస్వామిగా ఉన్నప్పటికీ తన డివిజన్‌లో అభివృద్ధి పనులు జరగడం లేదని జనసేన 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ డివిజన్‌లో అభివృద్ధి పనుల విషయాలను అనేక మార్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. తాము ప్రజలతో ఎన్నుకోబడిన కార్పొరేటర్లమని, డివిజన్‌లో అభివృద్ధి పనులు జరగకపోతే ప్రజలు నిలదీస్తారన్నారు. కోర్టు క్లియరెన్స్ ఇచ్చినా.. అభివృద్ధి పనులు ప్రారంభించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తమ డివిజన్‌పై వివక్ష తగదని ప్రశ్నించగా, ఇందుకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు సమాధానం ఇచ్చారు. కమిషనర్‌కు పలు సూచనలు చేశారు. అందరికీ సమానంగా పనులు కేటాయింపులు జరిగేలా చూడాలని, సమిష్టిగా ఒంగోలు అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.